ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ కాలెండర్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సంబంధించిన సమస్యలపై హోం శాఖతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు గవర్నర్ తమకు హామీ ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ తెలిపింది.
3. జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ NTA ఈరోజు నగరాల వారీగా, కేంద్రాల వారీగా నీట్ యూజి , వైద్య ప్రవేశ పరీక్ష ఫలితాలను తన వెబ్ సైట్లో ఉంచింది.
4. దేశ వ్యాప్తంగా విమాన సేవలు సాధారణ స్థితికి వచ్చాయని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది.

స్కీమ్

రాబోయే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ కాలెండర్ ను ప్రభుత్వం ప్రకటిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని  ప్రజా భవన్ లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం మార్చిలో శాఖల వారీగా ఖాళీలను గుర్తించి వాటి భర్తీకి సంబంధించి ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీ కల్లా నోటిఫికేషన్ ఇస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాల ప్రక్రియ డిసెంబర్ 9 కల్లా పూర్తవతుందని కూడా ఆయన తెలియజేసారు. రాష్ట్రంలోని  యువత ఆశయాలను  నెరవేర్చడానికే  తెలంగాణ రాష్ట్ర ఉద్యమం జరిగిందని ఆయన గుర్తు చేసారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెల్లలోనే 30వేల ఉద్యోగాల భర్తీకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

FLYOVER

మరో కార్యక్రమంలో మాట్లాడుతూ.... నగరంలోని పౌర సంబంధ సమస్యలు, విపత్తు నిర్వహణకు హైడ్రా HYDRA అనే కొత్త వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ లోని థేమ్స్ నదీ తరహాలో మూసీ నదిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు. త్వరలోనే 1.5 లక్షల కోట్ల రూపాయల నిధులతో మూసీ నది ప్రాంత అభివృద్ధి

ప్రాజెక్టు ప్రారంభమవుతుందని అన్నారు. ప్రస్తుత స్థితిలో  మూసీ నది నుండి ఎటువంటి దుర్గంధం లేకపోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు.  అన్ని హంగులతో కూడిన హైదరాబాద్ మహానగరాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.  అంతకు ముందు ముఖ్యమంత్రి హైటెక్ సిటీ గోపన్నపల్లి వద్ద ఫ్లైఓవర్ను  ప్రారంభించారు. పిటిసి

సిఎస్

మంగళవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి శాంతికుమారి సభలో శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ అంశంపై ఆమె సచివాలయంలో సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సీనియర్ అధికారులు శాసన సభ సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలనీ,  సమాచార లోపం లేకుండా చూసుకోవాలని ఆమె అన్నారు. ఈ నెల 25వ తేదీన శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెడతారని ఆర్థిక శాఖ  ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.  సమావేశాల్లో తదుపరి రోజుల్లో వివిధ శాఖలకు సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరుగుతాయని

చెప్పారు. అధికారులు ముందస్తుగా బడ్జెట్ కు సంబంధించి డిమాండ్ నోట్స్ ప్రిపేర్ చేసి శాసనసభ్యులకు అందేలా చేయాలని దీంతో వారికి పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తడానికి తగిన సమయం దొరుకుతుందని ఆయన సూచించారు.

పిఎస్

BRS

రాష్ట్ర హోంశాఖ తో నిరుద్యోగ యువతకు సంబంధించిన సమస్యలపై చర్చించిన తర్వాత ఈ అంశంపై  రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయనున్నట్లు గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ తమకు హామీ ఇచ్చారని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వహాక అధ్యక్షుడు కె. తారక రామారావు తెలిపారని ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం  గవర్నర్ ను కలిసింది. అనంతరం రాజ్ భవన్ వద్ద వారి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నిరుద్యోగ యువత రాష్ట్రంలో చేపట్టిన ధర్నాలు వారికి ఉద్యోగాలు కల్పించడం లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాల వైఫల్య విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలిపారు. ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడుల గురించి కూడా ఆయనకు సమాచార మందించామన్నారు. తమ పార్టీ  శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులను తక్కువ చేస్తూ  జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనల

గురించి కూడా గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లామని తారక రామారావు చెప్పారు. PN

ఎన్ టి ఎ – రిసల్ట్

జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ NTA ఈరోజు నగరాల వారీగా, కేంద్రాల వారీగా నీట్ యూజి , వైద్య ప్రవేశ పరీక్ష ఫలితాలను వెబ్ సైట్ లో ఉంచింది. ఈ ఫలితాలను సుప్రీంకోర్టు సూచనల మేరకు NTA ప్రకటించింది. అంతకుముందు ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల కల్లా నగరాల వారీగా కేంద్రాల వారీగా వెబ్ సైట్ లో ఫలితాలను పెట్టాలని NTA ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఫలితాలను neet.ntaonline.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఎన్ ఎస్ డి

SANGAREDDY

సంగారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని హైదరాబాద్ ఐఐటీ 14 వ స్నాతకోత్సవానికి నీతి అయోగ్ చైర్మన్ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు పరిశోధనలు దేశా అభివృద్ధికి ఎంతో సహకారాన్ని అందిస్తున్నాయని అన్నారు. 2024 నాటికి ప్రపంచంలోనే భారత అర్థిక వ్యవస్థను రెండో స్థానంలో నిలిచేలా దేశం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రపంచంలో 45 లక్షల విద్యార్థులకు 15 లక్షల మంది అధ్యాపకులు, సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారుఐఐటీ

పరిశోధనలు, అంకుర సంస్థల ఏర్పాటులో చేస్తున్న వివరాలను చైర్మన్ బీవీ మోహన్ రెడ్డి, డైరెక్టర్ వివరించారు. స్నాతకోత్సవంలో భాగంగా 1309 విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. PTC

UTTAM

రాష్ట్రంలోగత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానల నేపథ్యం నీటి పారుదల శాఖలో చీఫ్ ఇంజనీర్లు ఆ శాఖ కార్యదర్శి ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ ను వదిలి వెళ్ళకూడదని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన చేసారు. రాష్ట్రంలోని అన్ని చిన్న, మధ్య, భారీ నీటి ప్రాజెక్టుల లో ప్రతి గంటకు ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లోస్ ను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. PN

మహబూబాబాద్ జిల్లా

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. మున్నేరు, పాకాల వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు నిండుకుండలా మారాయి. బయ్యారం పెద్ద చెరువు ఉధృతంగా అలుగు పోస్తోంది. వర్షం తగ్గితే వ్యవసాయ పనులను ముమ్మరంగా కొనసాగుతాయని ఈ వర్షం పై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. [PTC

శ్రీశైలంకు భారీగా ఇన్ ఫ్లో

మరోపక్క కర్ణాటకలోని తుంగ బద్ర ప్రాజెక్ట్ నుంచి నీళ్లు వదలడంతో ఎగువన జూరాల రిజర్వాయర్ స్పిల్ వే, పవర్ హౌస్ నుంచి 82వేల క్యూసెక్కుల నీళ్లు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు లో ప్రస్తుతం 813 అడుగుల నీళ్లు ఉండగా, గరిష్ఠ నీటి నిల్వ 215 TMCలకు గాను 36 TMCలకు చేరుకుంది.

మంచిర్యాల జిల్లా

మంచిర్యాల జిల్లాలో గత మూడు రోజులు నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కోటపల్లి మండలంలోని తుంతుంగా వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో సిర్సా, పుల్లగామ, రొయ్యల పల్లి అల్గామ్ జనగామ సుపాక వెంచవల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

ఆసిఫాబాద్ జిల్లా

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి కుండపోత వర్షం కురవడంతో వాగులు ఉప్పొంగి గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఎస్పీ ప్రభాకర్ రావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎస్పీ సదయ్యలు ఆసిఫాబాద్ మండలంలోని తుంపల్లి వాగు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడ కొమురం భీం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో, గుండి వాగు ఉధృతంగా ప్రవహిస్తూ జిల్లా కేంద్రంతో

సంబంధాలు తెగిపోయాయి. కెరమేరి మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పర్సవాడ వాగును అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. సాంగ్వి వాగు పొంగడంతో కెరమెరి మండల కేంద్రంతో దాదాపు 50 గ్రామలకు సంబంధాలు తెగిపోయాయి. .PTC

కిషన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన యువతకు ముఖ్యంగా నిరుద్యోగ యువత గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరుతో వ్యవహరిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర సాధనలో సుమారు 1500 మంది తెలంగాణ బలిదానం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యావంతులు ఈరోజు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని జాబ్ క్యాలెంర్ గురించి మర్చిపోయిందని అన్నారు.

ప్రెస్ నోట్

CIVIL

దేశ వ్యాప్తంగా విమాన సేవలు సాధారణ స్థితికి వచ్చాయని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. మైక్రో సాఫ్ట్ ఔటేజ్ కారణంగా నిన్న విమాన సేవల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. నిన్న సంభవించిన అంతరాయం కారణంగా ఏర్పడిన స్తంభనలు క్రమంగా సద్దుమణుగుతున్నాయని తెలిపింది.

ఎన్ ఎస్ డి

హైద్రాబాద్-వర్షం

హైద్రాబాద్ వ్యాప్తంగా ఉదయం నుంచి తేలికపాటి నుండి మోస్తారు వర్షం కురుస్తోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ రెస్క్యూ టీంలో క్షేత్ర స్థాయిలో రంగంలోకి దిగాయి. వర్షం కారణంగా ట్రాఫిక్ తోపాటు ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రెస్క్యూ టీంలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నాయి.

(HYD -PTC)

హాకథాన్

ఖనిజ రంగంలో మరీ ప్రత్యేకంగా క్రిటికల్ మినరల్స్ లో ఉన్న అందరు భాగస్వాములు ఈ రంగంలో స్వావలంబన సాధించడానికి కలిసిరావాలని కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు రంగంలో దేశం స్వావలంబన సాధించిందని అయితే రాబోయే రోజుల్లో ఖనిజ రంగంలో మరిన్ని సంస్కరణలు విధాన నిర్ణయాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఆయన ఈరోజు హైదరాబాద్ లో మినరల్ ఎక్స ప్లోరేషన్ హకధాన్, క్రిటికల్ మినరల్ రోడ్ షో ను ప్రారంభించారు.

ఎమ్ ఎస్ ఎల్

రేవంత్ రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీరామారావు దేశంలో కూటమి రాజకీయాలు పరిచయం చేసిన కారణంగా చాలామందికి ప్రస్తుత రాజకీయాల్లో అవకాశాలు లభించాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అన్నారు. ఈరోజు హైదారాబాద్ లోని హైటెక్ సిటీలో జరిగిన కమ్మ సామాజిక గ్లోబల్ సదస్సును ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. నాయకత్వానికి ఎన్ టి రామారావు ఒక గుర్తింపు తెచ్చారని చాలామందిని రాజకీయంగా ఎదగనిచ్చారని అన్నారు. పిఎన్

**REVANTH REDDY**: Chief Minister Revanth Reddy today claimed that many people got opportunities in politics in the present day because of coalition politics introduced by late NT Ramarao in the country. Inaugurating Kamma community Global Summit organised in Hitech city in Hyderabad, Revanth Reddy said late NTR created a brand of leadership and allowed many people to grow politically. He said the Kamma community makes their presence everywhere in the vicinity of fertile lands. The basic character of Kamma community is to work hard and extend help to others; He appealed to all stake holders to join as partners in promoting Hyderabad as a global and cosmopolitan city. PN---9

**CS**: In connection with the budget session to begin from Tuesday, State Chief Secretary Shanthi Kumari today directed officials to send replies with full information to all the questions raised by the legislators. The Chief Secretary conducted a meeting with senior officials at Secretariat. Kumari said that senior officials should be present during budget session to ensure that there is no communication gap. Special Chief Secretary for Finance Ramakrishna Rao informed that the annual State budget will be presented on the 25th of this month. There will be discussion on demands of various departments on the subsequent days. He instructed officials to prepare demand notes and outcome budget in advance to give the legislators ample time to go through it and raise relevant issues for discussion, an official statement said. PN---11

**SCHEME:** Chief Minister Revanth Reddy said that the government will announce the job calendar in the ensuing budget session of State Assembly. Addressing